# వాళ్లు ముగ్గురు




వై. రాంబాబు & శాయి

"మాష్టారూ!"

ఆగి చూశాను.

"నమస్కారం మాష్టారూ!"

కన్ను లింతింత చేసికొని పరికించాను. అందమైన రాత్రివేళ అబిడ్స్‌లో అంత వాటి దేవదాసుకు తమ్ముడైన ఇతగాడెవడు?

"నాకు తాగడం చాతకాదు. ఎప్పుడూ తాగలేదండీ! అదంటే అసయ్యం నాకు."

కాలిబాట మీద నడచిపోతున్న నలుగురూ మావంక విచిత్రంగా చూచి వెడుతున్నారు. అవతల పెద్దమనిషి కొంచెం నెమ్మదిగా అరచినా బావుండును. అభినయ సహితంగా, సభావేదికపై ధ్వన్యనుకరణ ప్రముఖుని మాదిరి గట్టిగా అరుస్తూ ఉంటే, మావంక నలుగురూ చూడడంలో ఆశ్చర్యం లేదు.

"పోనీ, మీరు చెప్పండి మాష్టారూ! నేను తాగానా! ఎప్పుడు లేదు నాకు తాగడం చేతకాదుగా.."

మరో రెండుక్షణాలాగితే, మా యిద్దరి చుట్టూ అబిడ్ సర్కిల్ నిలిచిపోతుంది. అందుకని, అతని భుజం మీద చేయివేసి, "నువ్వు తాగలేదుగానీ వెడదాం రా" అని, రిక్షాలో కూలవేసి గదికి తీసుకువచ్చాను. మధ్యమార్గంలో అతను నానా కూతలూ కూయబోయాడు. గొంతెత్తి మాధవపెద్ది బాణీ అందుకోబోయాడు. భయపడి, అతని నోరు మూశాను. అందమైన సంగతి. నోరుమూస్తే, గిలగిల గింజుకుని, బొళుక్కున వమనం చేసుకున్నాడు. నా లోపలి జీవుడు వాపోయాడు. రిక్షాగుర్రం గుర్రుగా చూచింది. అవతలి వాడెంత వాడైనా అవసరానికి వాడివి గాడిద కాళ్ళు. నేను వసుదేవుడైనాను. అభాసు అనేక రూపాలు కాగా— ఏ విధాన అయితేనేమి, గొంతు నిండుకూ తాగినవాడిని, గదిలోనికి లాక్కు వచ్చాను.

కడుపులో సరుకు ఘాటుగా పని చేయ సాగిందేమో, ఒంటిమీద స్పృహ లేకుండా అతగాడు పడిపోయాడు. బ్రహ్మచారిని. చేతులు కాల్చుకోడానికి వెనుకాడితే, కడుపు కాల్చుకోవలసిన వాడిని. అప్పటికే అర్ధరాత్రికి మరి మూడు గంటలే కాలం మిగిలింది. బొగ్గుల కుంపటి ముట్టించి, ఎసరుకిన్ని నీళ్ళు పోసి, ఒకసారి కథానాయకుడి వంక చూచాను. మద్యానికి మజ్జిగకూ పోలుపు మిగులదని చటుక్కున జ్ఞాపకానవ మెదలింది. పులుపెక్కిన చల్లను గాజు

గ్గానుతో ఒంచి, అరమూతలు పడ్డ అందమైన కళ్లతో స్వర్గపు నిచ్చెన మెట్లను చూస్తున్న అతగాడిని పట్టి, కుదిపివేసి "చిట్టితండ్రీ! ఇది తాగు" అని అతని చెవిలో అదేదో తారకమంత్రం మాదిరి అరచాను. తాగుమనగానే అతను అలవోకగా అద్దానినందుకుని, గడగడ లాడించాడు. రెండు క్షణాల పిదప, "అబ్బా!" అన్నాడు.. నా వెంపు చిత్రంగా చూచి, "నమస్కారం మాస్టారూ! మీ పేరేమిటి?" అని అడిగాడు.

నేను చిరునవ్వు చిందించాను.

"ఏమిటి?! చిదంబరమా.. ఓ! షోకైన పేరు. నమస్కారం సార్! నేను స్వర్గానికెళ్లొస్తా" అని చెప్పేసి మళ్లీ పక్కమీద కొరిగాడు. ఇంకో పదిహేను నిమిషాల్లో అతను స్వర్గం నుంచి కొంచెం దిగజారవచ్చు. మరుగుతున్న నీళ్లల్లో, ఇద్దరికీ సరిపడా బియ్యం పోశాను. కూరచేసే ఓపిక లేదు. ఉదయం చేసిన గుత్తి వంకాయ ఉండనే ఉన్నది. కొన్నిక్షణాల పిదప, అన్నం కుతకుత ఉడుకుతూ ఉన్నది. తాగిన పెద్దమనిషిని చూస్తూ ఉంటే, మా ఆలోచనలూ ఆవిధంగానే ఉన్నాయి.

గంజి వారుస్తూ ఉంటే, ఒక పెద్ద మూలుగు మూలిగాడతను. లేచి కూచున్నాడు. కళ్ళు నులుముకున్నాడు. భయం, సిగ్గు లీలగా అతని కళ్లల్లో మెదిలాయి.

"క్షమించండి గురూగారూ. నేను, తాగాను" అన్నాడు. నాకు నిజంగా నవ్వొచ్చింది. వంటపని ముగించుకుని, అతని దగ్గర జేరి— "నటరాజా! ఏమయ్యా, ఇదంతా?" అని అడిగాను భుజం మీద చేయివేసి. ఆడపిల్ల మాదిరి తలవాల్చుకుని, ఇంకా తాగిన మైకం ఒంటికి గిలిగింతలు పెడుతూండగా "జీవితంలో తొలిసారే తాగాను గురూగారూ! తాగాలనిపించింది. బాధ భరించలేకపోయాను.. తాగాక, మరీ బాధ కలిగింది. మిమ్మల్ని కష్టపెట్టాను. క్షమించాననండి గురూగారూ!" అని బ్రతిమాలాడు.

నేను క్షమించాననలేదు. తాగినవాడిని క్షమించలేను. మవునంగా అతని కళ్లల్లోకి చూచాను. అతను సిగ్గుపడుతున్నాడు. చేసిన తప్పిదం వెల్లడైపోయిందే అని బాధపడుతున్నాడు.

"లే—రెండు మెతుకులు తిని నిద్రపోతే, ఉదయానికి హృదయంలోని దిగులు పూరాగా హరించుకుపోతుంది"

నటరాజా గుత్తివంకాయ కూర తనకు యిష్టం లేనట్టు తినసాగాడు. రెండు ముద్దలు మింగి "ఊహుఁ! నావల్లకాదు తిండి నయించడంలేదు" అనేసి, లేచి చేతులు కడుక్కున్నాడు. మూతి తుడుచుకుని, పక్కమీదికి జేరాడు. తింటున్నానన్న మాటేకాని, ఆలోచనల నిండా నటరాజా నిండున్నాడు. అతని గురించి చెప్పవలసి వస్తే, పూర్తిగా ఒక నవలే రాయాలి. కనీస పక్షం రెండుముక్కలైనా చెప్పకపోతే అతని వ్యక్తిత్వం తెలియదు మరి!

అతనూ నేనూ ఆఫీసులో ఒకేసారి జేరాము. దాదాపు మూడేళ్ల క్రిందట.. సర్వీస్ కమిషన్ ధర్మమా అని అటు కోనసీమనించి నేనూ, ఇటు శ్రీకాకుళం నించి నటరాజా వచ్చి హైదరాబాదులో కలుసుకున్నాము. వొచ్చిన కొత్తల్లో నటరాజా నోటినించి బూతులు అత్యద్భుతంగా వినవచ్చేవి. "లంజకొడుకు" పదంలేనిదే అసలు మాట్లాడే ఎరగడు. నావైన దుర్జన సాంగత్యం వల్ల క్రమంగా అతను మామూలు మాటలు నేర్చుకున్నాడు. తొలిరోజుల్లో ఆఫీసే మాకు మకామైంది. ఆ తరువాత, తన జిల్లావాడెవడో సీతారాంబాగ్‌లో ఉన్నాడని నటరాజా వెళ్లిపోతే—నేను తెలుగువాళ్ళు నివసించే చిక్కడపల్లిలో వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి దగ్గరగా గది తీసుకున్నాను.

నటరాజా కలిగిన యింట పుట్టినవాడు. అయినా, నాలుగైదేళ్ళ పాటు దూరదేశ వాసం చేస్తే ఒంటికి మంచిదన్న అభిప్రాయంతో కాబోలు, అతగాడు ఇంత దూరమూ ఒక చిన్న గుమాస్తాపని చేసేందుకు తరలి వచ్చాడు. వస్తూ వస్తూ గుండెల నిండా ప్రేమ నింపుకు వచ్చాడు. ఊళ్లో ప్రక్కింటి అందమైన పదారేళ్ల పడుచు కమ్మని రూపాన్ని గుండెల్లో ఫోటో దించుకుని వచ్చాడు. తరచు నటరాజా చెప్పేవాడు—"మేమిద్దరమూ ప్రేమించుకున్నాం గురూగారూ! చిన్నప్పటి నించీ కలిసి తిరిగాము. గిల్లికజ్జా లాడుకున్నాం. అవన్నీ గుర్తు తెచ్చుకుంటూ ఉంటే—దీని దుంపతెగ! మనస్సు పులకించి పోతుంది సార్! అందుకే గదా గురూగారూ! మేమిద్దరమూ పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం. మావాళ్లు ఒప్పుకున్నారు. కాని సార్ ఆరోజు ఇం దగ్గరపడకుండా ఉంది..." మూడేళ్లు ని అతని మాట చెబుతూనే ఉన్నాడు.

భోజనం ముగించుకుని, గిన్నెలు బ గిల పెడుతూ ఉంటే, ఒక్కసారిగా నా ఆ చన జోరగిలబడి వచ్చింది.

నటరాజా తాగాడు. అంతకు ము న్నడూ అలవాటు లేనివాడు. అసలు మ మంటేనే ద్వేషించేవాడు తాగాడు. అ దాని వెనుక బలమైన కారణమే ఉండా నటరాజా వట్టి మనిషికాదు. నిండా ప్రేమి చినవాడు. ఈ ఆలోచన కలిగినంత మనసొక్కసారి గిలగిలలాడింది.

ఒంటి మీద తెలివి లేకుండా పడి వు అతన్ని నిద్రలేప బుద్ధికాలేదు. స్వాప్ని జగత్తులో పడి స్వర్గాన్నుంచి దిగివచ్చి క్రొత్తవేశ్యలు నవనవ లాడుతూ కనిపిం అతన్ని అలరించనిమ్మని, నే నొక్క నా ఆలోచనల మధ్య, మెత్తగా ఒరిగాను

మనసుకు బాధ కలిగితేనే గాని, మం మనిషి మద్యం వంక కన్నెత్తి చూడ జరిగినదేమో సుంతైనా తెలియదు నా నటరాజా నిండుగుండెల్లో దాగిన పక్కిం పడుచు అతని ప్రేమను తృణీకరించై ఉండాలి లేదా మరే బాధైనా క ఉండాలి.బాధకంతకూ మూలకారణం మను అది తెలిస్తే, అనాదిగా మానవజాతి మన తోనే బ్రతుకులు వెళ్లబుచ్చుతున్నది.

నా ఆలోచనలెప్పుడు నిద్రపోయానో తెలియదు. బద్ధకంగా మూలిగి, మెల్లగా కనులింత తెరచి వెలుగుకన్నె భువికి దిగివచ్చిన జాడ కనుగొన్నాను. ఆపలింత వెనుక, తిరిగి కనులు తెరచా

"నటరాజా" అని పిలిచాను. జవా లేదు. లేచిచూస్తే నటరాజా జాడలేదు. అ తెల్లవారకుండానే నటరాజా నా గది నుం బయలుపడ్డాడు. ముఖం చూపడానికి సిగ్ పడి ఉండాలి. ఆరోజు ఆదివారంకా శలవు రోజైనాకాదు. ప్రత్యేక కారణా వల్ల ఆఫీసు మూసివేసే ప్రమాదము లేదు. ముందుగా గ్రాంటు చేయిం కుంటేనేగాని వీలు కలుగని పరిస్థితుల నటరాజా శలవు పెట్టే అవకాశమూ లేద అతనిని ఆఫీసులోనే చూడవచ్చున కున్నాను.

నటరాజా గురించి ఆలోచనలనేకం నా బాటు ఉప్పిసాంబారు మెతుకులు బ్ర

గ్గరున్న త్రోవ్ని, ఆఫీసుకు నడిచాను. ఆఫీసుకూ కొంపకూ ఆట్టే దూరం గాక పోయినా, ఆరోజు అదేమో అరమైలు దూరమూ అఘ్రకోసెడైంది. ఒకవైపు పేళ్ళున ఎండ. మరోవైపు మంచి వాడెం దుకు తాగాడో ఎంతకూ తెలిసి చావని ఆలోచనతో అమితమైన వేదిమి. సరిగ్గా ఆఫీసు టైము దాటిన పనా బారనై నిమిషాలకు మెట్లెక్కి, ఎస్టాబ్లిష్మెం టులో సంతకం దాఖలుపరుస్తూ, రిటై ర్డ్‌తో నరసరాజు పేరుకు ఎదురుగా, ఉంచి దస్కతు కోసం వెదికాను. అది కనిపించలేదు. అతని సెక్షన్లో సీట్లో కూచుని చిరునవ్వు నవ్వుతూ అతను కని పించలేదు.

సరిగా పన్నెండు గంటల వేళ ఎస్టా బ్లిష్మెంటు సెక్షన్ నించి నరసింహరాజు వార్త మోసుకొచ్చాడు. చాల చిత్రమైన సంగతి. ఎవరు తెసుకువచ్చారో తెలియదు. గాని ఎస్టాబ్లిష్మెంటు అసిస్టెంట్ సెక్రటరీగారి టేబుల్‌మీద నరసరాజు స్వహ స్తంతో లిఖించబడ్డ రాజీనామా పత్రం ఉంచబడి ఉంది!

ఆగినవెందుకో చెప్పకుండానే, ఊరికే అలా వెళ్ళిపోయాడు నరసరాజు. అంతేగాదు, బంగారం గాకపోయినా, వెయ్యి వచ్చే ఉద్యోగమైన, అర్ధాంతరంగా తిలోదకాలి చ్చాడు. రెండుపక్షాలు ఆలోచించడం మానుకుని, కూజాలోంచి నీళ్ళు వంచుకుని గడగడా నాలుగే గ్లాసులు తాగాను. ఉక్కిపోయారు త్రేన్చింది. ఆలోచనలు అధిక మైనాయి. నగరాసిర మెమొరాండంను ఫైలుతో లాగి, కుర్చీ వెనక్కి జార గిలబడి కనురెప్పలు మూస్తూంటే, ఆలోచనా లోకంలో విహరించడం ప్రారంభించాను.

ఎన్నిగంటలా ఏమో గడిచిపోయేనో తెలియదు గాని, హఠాత్తుగా పెద్ద కంఠస్వరంతో "బాబూరావు!" అని గావుకేక వేయగానే కనులు తెరచి చూశాను. ఆయన చేతిలో కాగితమేదో రెపరెపలాడుతున్నది.

"ఏమిటిసార్!" అన్నాను, నా మామూలు ధోరణిలో.

"ఏమిటి ఇంకా యున్నా! మొన్ననగా గవర్న మెంటు నాకిచ్చిన పందలపాక కంకర్రోడ్డు సంగతేమిటిగావు నువ్వు ఫైలు పెట్టి నిద్ర పోతూ సమాధానం పంపకపోతివి. ఇవాళ ఫోనుచేసి టెలిఫోనులో మెసేజీ ఎక్కువైక

# వాళ్ళు ముగ్గురు

రిపోర్టు అడుగూ అని. తియ్యవయ్యా పందల పాక ఫైలు....''

అభినయ సహితంగా, కుంభవృష్టి మాదిరి ఆయన ఉపన్యాసం సాగుతూ ఉం డంగనే ఆయన చేతిలోని కాగితాన్ని లాగి, పందలపాక ఫైలులో పుటించి, గబగబ రిపోర్టు రాయడం ప్రారంభించాను. ఆ రోడ్డును సూచించే చిత్రవిచిత్రం గీచాను. ఫైలుతో ఒక అరగంట బుజ్జగింపు కార్యక్రమానికి పిదప, రిపోర్టు తయా రైంది. అద్దానితో సరాసరి ఆఫీసరుగారి దగ్గరకు తరలి వెళ్ళాను.

ఆఫీసరుగారి సంగతి మరి, కొంచెం చెప్పక తప్పదు. ఆయన అరవయ్యేళ్ళ ముసలివాడుకాదు. ఇక్ష్వాకుల నాటినించి మా ఆఫీసుతో ఉన్నవాడుకాదు. సమర్థుడు. తన క్రింద పనిచేసే వారి కష్టసుఖాలు ఎరిగున్నవాడు. ఏనాడూ నన్ను ఆఫీసరు హోదాతో గాక ఆప్తమిత్రుడిగానే చూచిన వాడు. ఆయన వచ్చి అప్పుడే మాసం నిండింది.

తల వాల్చుకుని కూచున్నారాయన. టేబిల్ మీద ఫైళ్ళన్నీ చేరి, ముప్పురంగా ఆయనగారి పేలవమైన ముఖాన్ని తిలకిస్తు న్నాయి. కడుపులో ఏదో బాధ మెదలు తున్నట్లు ఆయన ముఖం స్పష్టం చేస్తూ ఉంది. అయినా కావలసిన పని గవర్నమెంటు వారిది. తాముసిస్తే ప్రమాదం తప్పదు.

"సార్..." అన్నాను. ఆయన తల ఎత్త లేదు.

"సార్! గవర్నమెంటు నుంచి టి. యమ్. వచ్చింది. కాస్త మీరొకసారి చూచి..." నా వాక్యం పూర్తి కాకుండానే, ఆయన తల ఎత్తి, ఎర్రనా నావంక చూశాడు.

"చూడండి! దయచేసి, నన్ను డిస్టర్బ్ చేయవద్దు" అన్నాడు.

నేను నోరు విప్పబోయాను.

"నా ఆరోగ్యం ఏమీ బాగుండలేదు. ఇవాళ ఫైల్సు చూడలేను. మీరు ఫైలు అక్కడ పెట్టి వెళ్ళండి." అన్నాడాయన చాల కటినంగా.

ఆయన మాటాడే తీరుచూచి కలిగిన భయంతో గొంతు ఒణుకుతూ ఉంటే— "సార్! గవర్నమెంటు అర్జంటు రిపోర్టు..' అని చెప్పబోయాను. ఆయనకంత కోపం వొస్తుందని అనుకోలేదు. "ఏం చెప్పాను మీకు? ఫైలు అక్కడ పెట్టివెళ్ళండి. నా ఆరోగ్యం బాగులేదని చెబుతూ ఉంటే ఏమిటి యిట్లా వేధించుకు తింటారు? దయచేసి, బయటికి నడవండి..'' అని ఇంగ్లీషులో, దాదాపు పెద్ద ఆఫీసరు గొం తుతో అరిచాడు.

చేతిలో ఫైలు టేబిల్ మీదికి జారి పోయింది. కాళ్ళు గుమ్మం దాటి ఈవలకు వచ్చాయి. సీట్లోకి వచ్చి కూచుని మళ్ళీ గ్లాసెడు మంచినీళ్ళు తాగాను.

"ఇవాళ చాల చిత్రమైన రోజు" అను కున్నాను. నిజంగానే మరి. మూడేళ్ళనించి నాతో ఒకే ఆఫీసులో పని చేసినవాడు, మాట మాత్రమైనా చెప్పకుండా తన కేర్పడిన కష్టమేమిటో తెలియజేయ కుండానే, రాజీనామా పత్రం దాఖలు చేసి వెళ్ళిపోయాడు. రెండు. ఎంతో మంచి వాడైన ఆఫీసరు. అనవసరంగా ఆగ్రహించి అరిచాడు.

"ఆలోచించి, బుర్ర పాడు చేసుకోడం వల్ల ఉపయోగంలేదు" అనుకుని, బురద పాడు గ్రామస్థులు సమర్పించిన మహా జరుపై రిమార్కులు రాయడం ప్రారం భించాను.

* * *

తలుపు తోసినంతనే, త్రివర్ణ చిత్రం లోని అద్భుత దృశ్యం మాదిరి కనబడిన ఆ దృశ్యం ఒకింత ఆశ్చర్యాన్ని, మరింత అనుభూతిని కలిగించింది. కొత్త మంచం మీద, తల నేలమైన్న ఏటవాలుగా. నేల మీది నించి మంచం మీదికి కాళ్ళు జాపు కుని, కనిపించిన మనిషి మరెవ్వరోకాదు. మంచివాడైన మా ఆఫీసరు సూర్యనారావు.

ఏమనకైనా చిటుక్కు మనిపించకుండా వెళ్ళి, మౌనంగా ఆయనకు కొంచెం దూరంలో కూచున్నాను. మంచం మీది కాళ్ళు తీసుకుని, లేచి కూచున్నాడాయన. కూనిరాగాలవనకు ప్రవాహం ప్రారంభిం చింది ఆయన కంఠం. విషాద సంగీతా లాపన అయినా, హుషారుగానే ఉంది. ఆయన మీది నుంచి నాదృష్టి మళ్ళి, ప్రక్కనున్న లావాటి బొట్టి సీసామై పడి, భయపడి తాగినవాడి చందాన తూలింది. కళ్ళు నులుముకుని మరీ చూచాను. సందేహం లేదు. అది మనసుకు కైపెక్కించి, మనిషిని ఉర్వ్యాలోకాలకు కొనిపోయేందుకు

ఇంచక్కా నిద్పైన పమర్చే మందు సిసా.

కూనిరాగం ఆపి, ఆయన గొంతు తడుపు కున్నాడు. పొరమారింది. కషాయాన్ని మంచినీళ్ల మాదిరిగా సేవిస్తే గొంతు తడ బడకపోతుందా! కొంపలో ఎవరూ ఉన్న జాడ లేదు. మాధవరావు గారు మానినీ సహితంగా ఈ నగరానికి విచ్చేశారు. ఇవాళ, ఇంట్లో

వివరాలేరు. పైగా ఇరత మంచివాడూ కైపుకోసం స్వర్గలోక ప్రవేశం నిమిత్తం మత్తు మందును సేవిస్తూ ఉన్నారు.

"అబ్బా!" అన్నాడాయన.

సీసా చేతిలోనే ఉంది. కూచుని ఉన్న వాడు మెల్లగా వెనక్కువాలి "హాం..వికా రం" అని మూలిగాడు. క్రింద పారవేయ

పోతున్న తమ్ముడు [illegible], [illegible] పెట్టాను. వెలికలు తిరిగిపోతున్న [illegible] షిని మెల్లగా లేవదీసి, మంచం [illegible] చేర్చబోయాను. ఆయన గింగిం గిం[illegible] కుని, నా చేతుల్లోంచి బయటపడి, మంచం మీద కూర్చున్నాడు. రెండుక్షణాలు నన్ను పరికించి చూశాడు. పెదవుల పైకి [illegible]





జమున కున్నట్లే మీకున్న చర్మ సౌందర్యం అమూల్యం. [illegible]
ఆ సాధనయే దానికి తగినది.

తెలుపులోను నాలుగు వానవెల్లి రంగుల్లోను వున్నది.

'వనిత సొగసుకు నిష్కళంకమైన చర్మ సౌందర్యం మరి దేనికంటెను ఎక్కువ గుణకారి. నా చర్మసౌందర్య సాధనగా సర్వదా లక్స్ వాడతాను. దాని మీగడవంటి నురగ, దాని దివ్యమైన పరిమళం నాకెంతో ఆనంద కరం. అలాగే మీకున్నూ అని నా నమ్మకం.' అన్నది అతి సుందరియగు జమున. లక్స్‌తో అతి మనోహరముగా కనబడండి.

**లక్స్ టాయ్‌లెట్ సబ్బు**
సినిమా తారలకు సౌందర్యమునిచ్చే
శుద్ధమైన సౌమ్యమగు సబ్బు

లింటాస్-LTS. 200-140 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

నవ్వు తెచ్చుకుని ''మీరు మంచివారు నేను తప్పు చేసినవాడిని. అయ్యా! నమస్కారం మీరు వెళ్ళిపోండి'' అన్నాను, తడబడుతూ.

నేను కొంచెం దగ్గరకు నడచి, ఆయన ప్రక్కగా కూర్చుని, ఏదో అడగబోయాను.

''మిస్టర్ బాలరాజు! వెళిపోండి! నన్నేమీ అడగొద్దు. తప్పు చేశాను. సరిదిద్దుకోడం లాభంలేదు. చేతులు కాలిన తరువాత తాగినా ప్రయోజనంలేదు. నేను కొంచెం తాగాను. గొంతు కంతా గుండెలాగా మండిపోతూ ఉంది. మీరు వెళిపోండి. తాగినవాడి దగ్గరగా కూర్చోకూడదు. మీరు కూడా కొంచెం వేసుకున్నారని జనం అనుకుంటుంది. దయచేసి మీకు నమస్కారం చెప్తాను నేను ఇంతకు ముందెప్పుడూ తాగలేదు. నిజంగా తాగాలని అనుకోలేదు. కాని, బాలరాజుగారూ! ఏం చేయను. తాగాను, ప్లీజ్.. వెళిపోండి.''

కనులు మత్తుగా మూతపడ్డాయి. ఆయన వెనక్కి వాలి, కాళ్ళు ముడుచుకుని వెక్కిళ్ళతో బాధపడసాగాడు. మరి కూచోవాలనిపించలేదు. మనసంతా ఆందోళనతో నిండిపోయింది. మానవ మనస్తత్వం ఎంత చిత్రమైనదో ఈ రోజు సరిగా గ్రహించగలిగాను. నటరాజు సంగతలా ఉంచి, మాధవరావు సంగతి చూస్తే ఎప్పుడూ మంచివాడైన ఆయన, ఏనాడూ కోపమంటే ఎరగనివాడు, ఆఫీసులో ఆగ్రహించాడు. అప్పుడే అనుమానం వచ్చింది నాకు. ఎంతగా ఆరోగ్యం బాగుండకపోయినా, అంత ఆగ్రహించవలసిన పనిలేదు. ఆయన కోపగించినందుకు నాకు బాధ కలగలేదు. కాని, ఆయన మనసు చెడిపోయి ఉండాలనిపించింది. ఆయనను ఒకసారి కలుసుకోవాలనిపించింది. అందుకే రాత్రి ఏడు గంటలవేళ మాధవరావుగారిని చూడబోతే జరిగినది ఇది.

చదువూ సంస్కారమూ కలిగిన వాళ్ళు సాధారణ పరిస్థితుల్లో దేవదాసులు కాలేరు. పట్టి త్రాగుడు సంగతేకాదు. దేవదాసు అసలు స్వభావమూ వాళ్ళను పట్టి పీడించదు. కాని, తను కల్పిన సంస్కారంతో తను చుట్టూ నిలబడ్డ పరిస్థితుల వెంపు చూస్తే ఏవిధంగా నడవాలో తెలిని స్థితిలో గుక్కతిప్పుకోలేక, మనసు పాడైనట్టు కల్పిస్తే, చదువుగా సంస్కారాన్ని చట్టుబండలు చేసి మూడు గుర్రాలో నాలుగు గుర్రాలతో అధిరోహిస్తారు మరి. నటరాజు బదిన్నాయి కాదు. మాధవరావు బాగా చదువుకున్నవాడు. ఇద్దరూ జీవితంలో మొదటిసారి తాగారు. ఎందుకు తాగారో తెలీదు. తెలుసుకుందామనుకుంటూన్నంతలో నటరాజు దూరంగా వెళ్ళిపోయాడు. ఊరికే వెళ్ళాడా!—నేరం మీదే పడ్డాడో!? మాధవరావు సంగతి బహుశా రేపు ఆఫీసులో తెలుసుకోగలనేమో!

పాపం! మంచివాళ్ళిద్దరూ ఒకరోజు తేడాతో తాగారు. అదిన్నీ, జీవితంలో మొదటిసారి. నటరాజు, అటు తరువాత మాధవరావు.

నడుస్తున్న వాడిని ఆగిపోయాను. వీధి దీపం కాంతి నాకళ్ళ ముందు చిత్రమైన వెలుగును కనబరచింది. నటరాజు మాధవరావు ఇద్దరూ మంచివాళ్ళు. ఇద్దరూ జీవితంలో తొలిసారిగా, ఒకరోజు తేడాతో తాగారు. అయితే ఇద్దరూ తాగేందుకు ఒక్కటే కారణం ఉందా?

నాకు తెలియకుండానే నా ఆలోచన కొత్తదారికి నడచింది. పెదవి విరిచాను. కాకపోవచ్చు. నటరాజెక్కడ? మాధవరావెక్కడ? నటరాజు బాగా కలిగినవాడే అయినా యల్డీసీ మాత్రుడు. మాధవరావు గజెటెడ్ ఆఫీసరు. హోదాలో ఇద్దరికీ చెప్పలేనంత భేదం ఉంది మరి!

అదేం చిత్రమో నా ఊహాకందని విధంగా, రోజురోజుకూ చిత్రమైన సంఘటనలే జరుగుతున్నాయి. మరునాడు ఆఫీసుకు చేరుకునే వేళకు మాధవరావుగారు రెండు నెలల పర్యంతం శలవు పెట్టారని విన్నాను. అంతేగాక డిపార్టుమెంటులో పూర్తిగా కాకపోయినా, ఒకింత నరకాసుర ప్రవృత్తికి పేరుబడ్డ ఆంజనేయరావుగారు మా ఆఫీసరుగా వస్తున్నారట!

మాధవరావుగారు శలవు పెట్టడమేమిటి, అందునా మెడికల్ లీవు పెట్టడమేమిటి, ఆ రోజే ఆయన హైదరాబాదు విడిచి వెళ్ళడమేమిటి, నా ఊహాకందనంత సూక్ష్మ వేగంతో జరిగిపోయాయి.

ప్రశ్నలన్నీ నాలోనే నిరుత్తరంగా దాగిపోయాయి. కాగితాల కట్టల మధ్య కూరుని సర్వమూ మరచిపోయాను. 'కొత్త ఆఫీసరు గారు వేంచేశారు. కొద్దికొద్దిగా మా వాతావరణం మారిపోయింది. 'ఇదివరకల్లా ఊపిరి పీల్చుకునేందుకైనా తీరిక చిక్కేది. ఇప్పుడా నిలబడే రాస్తున్నాము. కాగితాలు కట్టలు కొద్దీ కురుస్తున్నాయి. ప్రభుత్వం వారి ఖాతాలో కాగితాల ఖర్చు, సిరా వినియోగపు రుసుము పెరిగాయి. ఇంటికి ఫైళ్ళు మోసుకొస్తున్నాను. ఎన్నెన్నో మహజర్లకు జవాబులు రాయవలసి వస్తున్నది. రోజుకు ఇరవై నాలుగ్గంటలు మాత్రమే ప్రసాదించినవాడిది తప్పైంది. నా ప్రమేయం యిసుమంతైనా లేకుండానే ఏప్రిల్ వెళ్ళి మే వచ్చింది.

* * *

''బాలరాజు గారికి—

నమస్కారాలు. ఇన్నాళ్ళుగా మీనుంచి ఉత్తరం వస్తుందని ఎదురు చూచాను. కాని, తాగినవాడిని మీరు క్షమించలేరని గ్రహించాను. ఏ పరిస్థితుల్లో నేను నా మనస్థిమితాన్ని కోల్పోయానో తెలియజేయవలసి ఉన్నందున, ఈ ఉత్తరం రాస్తున్నాను.

నన్ను మనిషిని చేసింది మీరు. బ్రతికినంతకాలమూ దీపం పెట్టగానే మీ పేరు తలచుకోవలసినవాడిని. జీవితంలో ఒక్కసారి తాగితేనేమి రోజూ తాగితేనేమి? తప్పు చేశాను. నా గుండెల్లో చెలరేగిన బాధను అణచుకోలేకపోయాను. నన్ను, మనిషిని చేసిన మనిషితో నా ఆవేదన చెప్పుకోవాలనిపించినా, విని నవ్వుతారని [illegible]క్షించి, కడుపు నిండా తాగి—నా బాధ [illegible]చి పోవాలని ప్రయత్నించాను.

నేను ప్రేమించాను. కాని, నా ప్రేమ కథ అబద్ధం. నా గుండెల్లో ఒక అమ్మాయి బొమ్మను నిలుపుకోవడం నిజం. కాని, మా పెళ్ళి అసత్యం. ఊహ తెలిసినప్పట్నించీ మేము భార్యాభర్తలమే. కాని, ఆపిల్ల పెద్దదిగి, పలుగురితోనికి రావడానికి ఆ పెద్దతనం ఆటంకమైనప్పటి నుండీ మా ప్రేమ కథ ఒకింత మారిపోయింది.

నా చిన్నతనంలోనే మానాన్న స్వర్గానికి వెళ్ళిపోయాడు. చెట్టంత తల్లి వెడుదారి తొక్కింది. ఒక్కగానొక్క కొడుకు ఉరి పోసుకు చచ్చినా ఫరవాలేదనుకుంది. లోకానికి ఎదురు నడిస్తే, జనం హర్షించదు మరి! చేతులు కాలాక, మాఅమ్మ తనే ఉరిపోసుకుంది. ఒంటరివాణ్ణి. ఉక్కిరిబిక్కిరయ్యాను. సమయానికి మేనమామ నన్నాదుకున్నాడు. ఆయనాస్తిపరుడు కాడు, పెళ్ళిపెటాకులూ లేనివాడు. అయినా, నా బాధలో పాలుపంచుకున్నాడు. నాకన్నీళ్ళు

అలమటించిపోతే, పండంటి జీవితం పాడు చేసుకోగలవని హెచ్చరించాడు. అయినా ఏం చేయగలను? కొండంత ఆస్తినీ ఏమైనా చేయమని ఆయన కప్పగించి, వాతావరణం మారితే మనసు కాస్త కుదుట బడుతుందని హైదరాబాదు వచ్చి, ఉద్యోగంలో చేరాను. అదే నా బ్రతుకును మరింత చీకటి పాలు చేసిందేమో!

నేను ప్రేమించిన పిల్లపేరు పద్మ. ఆమె తండ్రికి నామీద అంతవరకూ అభిమానమే ఉంది. జరిగిన గాథ ఆయనగారి అభిప్రాయాలను తలకిందులు చేసింది. నాకు కొంచెమేనా తెలియకుండానే కూతురు పెళ్ళి జరిపించాడాయన. పెళ్ళైన కొంతకాలానికి నాకు తెలిసింది. మనసు రాయి చేసుకున్నాను. అయినా నా ప్రేమను చంపుకోలేదు. నా ప్రేమ కథను మామూలు రూపంలోనే మామూలు మాటలతోనే నలుగురికీ చెప్పుకోడం మానలేదు. ఆవిధంగానైనా కొంత సంతృప్తి పొందాలని ఆశించాను. తల్లి పాడు పని చేసి, ఉరిపోసుకు చచ్చింది. ప్రియురాలు పరాయిదైంది. అయినా చిరునవ్వుల పెదాలపై నిలుపుకున్నాను.

మళ్ళీ పద్మ నాకళ్ళబడుతుందని అనుకోలేదు. ఏపిల్ల మీద బాల్యం నుంచీ కలలు [illegible] ఆ అమ్మాయి మళ్ళీ నాకళ్ళబడి నన్ను రెచ్చగొడుతుందని ఊహించలేదు.

ఆరోజు ఫైలు తీసుకుని ఆఫీసరుగారి యింటికి వెళ్ళాను. తలుపు తెరచి, "ఎవరు కావాలి"ఫ్ అడిగింది పద్మ. మూడేళ్ళలోనూ నాలో చెప్పలేనంత మార్పు వచ్చింది. అందుకే పద్మ నన్ను గుర్తుపట్టలేదు.

"పద్మగారికి నమస్కారం" అన్నాను. ఆమె నన్ను గుర్తించింది. తడబడలాడింది. తలుపు వేసుకోబోయింది. నాకు కోపం వచ్చింది. రెచ్చిపోయాను. అవును మరి. చిన్నతనం నుంచీ కలలు గన్న వాళ్ళలో నా దురదృష్టం కొద్దీ ఆమె నాకు కాకుండా పోయిందే అనుకోండి! కనీసం కనిపించినప్పుడైనా నా కన్నీళ్ళు తుడవవచ్చు గదా! అది పోయింది. ముఖం చూపేందుకైనా ధైర్యం చాలక తలుపు వేసుకోబోతే—నేను అన్నానుగదా—"మీనాన్న మనకు అన్యాయం చేశాడు. ఆ అయ్య కూతురువనిపించావు నువ్వు" అని.

పద్మ పాపం! అబల. ఏం చేస్తుంది?

అన్నది.

నాకు కలిగిన ఆవేశంలో ఆమె ఏమంటున్నదీ గమనించలేదు నేను. "రెండు నిండు హృదయాలను విడదీసిన పాపం మీనాన్నకు తగులకపోదు. చిన్నప్పట్నించీ నీతో కలసి బతికినవాడిని. ఎన్నో ఏళ్ళ తరువాత కనిపించావు. కనీసం రెండుమాటల నాతో మాట్లాడు" అన్నాను.


పద్మ నోరు విప్పలేదు. గుడ్ల నీరు కక్కుకుంటూ లోపలకు వెళ్ళిపోయింది. అక్కడ నేనింక నిలబడలేకపోయాను. నా గుండె మండిపోతూ ఉంది. నా ఆలోచనలు చచ్చిపోయాయి. ప్రపంచంలో నాకు మరెవ్వరూ జ్ఞాపకం రాలేదు. దేవదాసునైనాను. ఆరాత్రి మా గదిలో నిద్రపోయాను. ఒక రాత్రి వేళ మెలకువ వచ్చి, తెల్లవారితే మీకు మొగం చూపించలేక, ఆ నగరంలో మరి బ్రతకలేక, రాజీనామా పత్రం ఆఫీసులో ప్యూన్‌కు అప్పగించి, స్వగ్రామానికి వచ్చాను. స్థిరుడు కాదనుకున్న మేనమామ ఇక్కడి వ్యవహారాలన్నీ సక్రమంగా నడుపుతున్నారు.

పద్మ సుఖంనే కోరుతాను. అందుకే హైదరాబాదు విడిచి వచ్చేశాను. గుండె మం పోతూ ఉంటే, ఆ బాధ భరించలేక గొం మండే విషాన్ని తాగిన నన్ను క్షమించం మన మైత్రి కలకాలం నిలవాలని కో కుంటున్న ఈ మిత్రుడిపై కనికరం ఎప్పుడైనా ఒకసారి మా పల్లెసీమకు చేసి, నా ఆతిథ్యాన్ని స్వీకరించండి..."

ఉత్తరంలో యింకా ఏమేమో రాశా నటరాజ. ఇన్నాళ్ళుగా అతని చిరునా తెలిసీ, ఉత్తరం రాయలేని నా అశక్తత నిందించుకున్నాను. మనసిచ్చిన మం మిత్రుడి బాధలో పాలుపంచుకోలేని నా జీ తం కాల్చనా అని నన్ను నేను తిట్టుకున్నాన

ఉత్తరానికి జవాబు ఏవిధంగా రాయాల తెలిసింది కాదు. అంతటి మంచివాడి బాధ పంచుకోలేని నేను, సిగ్గుపడడం తప్ప, మ ఏముఖం పెట్టుకుని జవాబు రాయగలను నటరాజ ఎందుకు తాగాడో తెలిసింది అయితేనేమి, మాధవరావుగారి సంగతి ప్ర గానే మిగిలిపోయింది.

ఆ ప్రశ్నకు సమాధానం దొరికేందు కాబోలు, "అవసరం పడింది. నీ వొకసా యింటికి రావాలి" అన్న నాన్నగారి అభ్య నను కాదనలేక, పదిరోజులు శలవు పెట్ట



'కొనసీమకు బయలుదేరాను'

భాగ్యనగరంలో బయలుదేరిన రైలు బండి వచ్చేగాక నాబోటి వారి నెందరినో తరగతులవారీగా తనలో ఎక్కించుకుని, చిన్నపిల్లాడి మాదిరి "చుక్ చుక్"మంటూ అక్కడక్కడ ఆగుతూ, కొందరిని దించి వేస్తూ మరికొందరిని ఆకర్షిస్తూ—ఆడుతూ పాడుతూ విడదవోలుకు చేరు కుంది.

చేతిలో సంచీతో బండి దిగి, ప్లాటుఫారం మీద అడుగు పెట్టానో లేదో, సిమెంటు బెంచీ మీద బెంచీ అంతా తనదే అన్నట్లు బోరగిలపడి పడుకున్న మనిషి నన్నాకర్షిం చాడు. బండీ ఆగి, కలకలం రేగగానే అతను లేచి కూచున్నాడు. నిండాగడ్డం పెంచుకున్నవాడు, మాసినబట్టలు ధరించిన వాడు, చూపు మాత్రం గానే ఆయనెవరో ఆనవాలు కట్టేందుకు సాధ్యంకాని విధంగా సాక్షాత్కరించినవాడు. ఆయన మాధవ రావు. నన్ను చూచాడు. చూస్తూనే, అసహ్యంగా తయారైన, వాడిపోయిన ముఖం మీదికి చిరునవ్వును తెచ్చుకుని, "బాల రాజుగారూ!" అని పిలిచాడు. ఆయన మాధవరావు గారో కాదో అన్న అనుమానంతో అడుగు ముందుకు వేయబోతున్నవాడిని, ఆగి—"క్షమించండి సార్! మిమ్మల్ని గుర్తు పట్టలేకపోయాను" అన్నాను. పేలవమైన ఆయన చిరునవ్వు 'నీతప్పులేద'ని నన్ను సమర్థించింది. ఇద్దరం ఆ బెంచీ మీదనే కూచున్నాం. పాపం ఆయనను చూస్తూ ఉంటే కడుపులోంచి బాధ రేగింది.

వాళ్ళు ముగ్గురు......

"చెప్పండి—ఏమిటి ప్రయాణం?" అని, ఆయనే అడిగాడు.

నేను సమాధానం చెప్పబోతూ ఉండగా, గొంతు [illegible]డింది. ఇద్దరం ముందుగా ప్లాటుఫాం [illegible] సేవించాము. నా ప్రయాణం సంగతి చెప్పకుండానే ఆయన మాట్లాడడం ప్రారంభించాడు.

"ఆరాత్రి మీరు నన్ను చూచేందుకు వచ్చారు. ఆఫీసులో మీపై చిరాకు పడ్డా నని మీకు కోపంలేదు. మీరు మంచివారని నాకు తెలుసు. అందుకే, తాగిన ఆమైకంతో కూడా, మీ ముందు నిలబడడం సిగ్గనిపించి, వెళిపొమ్మని ఆరాత్రి ప్రాధేయ పడ్డాను. మళ్ళీ కనిపిస్తే, నా మనసు లోని బాధనంతా మీ ముందు వెళ్ళబోస్తు కోవాలనుకున్నాను. ఆరోజు ఇన్నాళ్ళకు వచ్చింది..."

# వాళ్ళు ముగ్గురూ

ఆయన ఆగి, నా ముఖం వంక చూచాడు. నా మనసు బాధలను భరించేందుకు అల వాటు పడ్డదికాదు. కష్టాల మధ్య నిలబడ్డ మనుష్యులను చూస్తే గుండె నీరైపోతుంది. మాధవరావు గారు చెప్పబోయే కథను ఊహించుకోలేక ఉక్కిరిబిక్కిరి కాసాగారు. కథ లనేకం చదివిన వాడిని. కథేతి వృత్తాల విచిత్ర పోకడలకు ఆశ్చర్యం పొందిన వాడిని. ఇవాళ అన్ని కథలూ పేలవమై నిలబడ్డాయి.

ఆయన చెప్పసాగాడు.

"వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారని నాకు తెలియదు. కనీసం పెళ్ళైన తరువాతైనా పద్మావతి నాకు చెప్పి ఉండవలసింది. మన దౌర్భాగ్యం కొద్దీ ఆడవాళ్ల మనస్సులు అంత ఎత్తుకు పెరగలేదు. చూచాయగానైనా వాళ్ల ప్రేమ సంగతి నాకు తెలియజేస్తే నేను వాళ్ల సుఖాన్ని కాంక్షించి ఉండేవాడిని. పద్మావతి మంచిపిల్ల. అయితేనేమి మన సుతో ఈ విషయం దాచుకోవడాన్ని నేను సహించలేకపోయాను. వాళ్ళిద్దరికీ—మనః పూర్వకంగా కాకపోయినా ఇంత మనః క్లేశాన్ని కలిగించడం చాలా తప్పిదం అనిపించింది. చేసినది చాలు. ఇంతకాలమూ వాళ్లని దూరంగా ఉంచి, పాపం చేశాను. రేపు భగవంతుని ఎదుట చేతులు జోడించి, "నాకు తెలియకనే ఈ తప్పు చేశాను"ని చెబుతాను. అందుచేతనే, ఆ మరుక్షణం లోనే పద్మావతికి నచ్చచెప్పాను. 'ప్రేమించు కున్న వాళ్ళిద్దరి మధ్య నన్ను మరి నిలబడ నీయవద్దు'ని ప్రబతిమాలాను. మనసులు కలసిన వాళ్ళు, పసితనం నుంచీ భార్యా భర్తలుగా పెరిగినవాళ్ళు, కలసి జీవించ డమే మంచిదని బుజ్జగించి చెప్పాను. నా కోరిక విని పద్మావతి [illegible] మరునాటి సాయంకాలం వెళ్ళిపోయింది. వాళ్ళిద్దరూ చిలకాగోరింకల్లాగా కలకాలం సుఖంగా బ్రతకాలనని ఆశించాను. తప్పా! మీరు చెప్పండి!!"

నేను ఏమీ చెప్పలేకపోయాను. నా కళ్లల్లో నీళ్ళు గిర్రున తిరుగుతూ ఉన్నాయి. ఇంత మంచిమనిషి ఎంత వేదన ననుభవిస్తున్నాడో అనుకుంటూనే ఎంతో బాధ కలుగుతున్నది.

"కాని, బాలరాజుగారూ! అందరిలాంటి మనిషిని నేను. నాకూ మమత ఉంది. నా భార్యను మనసార ప్రేమించాను. ఏం చేయను? నా దురదృష్టం కొద్దీ అదే నాకు దూరమైంది. ఆమెలేని జీవితాన్ని ఊహించుకోలేక, ఆమె వెళ్ళిన నాటి రాత్రి గుండెలు మండే బాధతో సీసా ఖాళీ చేయ డానికి కూచున్నాను. అలవాటు కాని ఔషధ సేవనం. అంతలో మీ రాక. ఇదీ కథ. ఈ కథ మీారు చెప్పి, నాగుండె బరువు కాస్త తగ్గించుకోవాలనుకుంటే సమయమే చిక్కలేదు."

ఇంతలో బెజవాడకు బయలుదేరిన బండి, నరసాపురం నుండి వచ్చి, ఆగింది. ఆయనకు కనీసం ఊరడింపు కోసమైనా నాలుగు మాటలు చెబుదామనుకున్నాను. దుఃఖంతో గొంతు పూడుకుపోయింది... మాటలే కరువైపోయాయి.

"వెడతాను బాలరాజుగారూ! బెజవాడలో మా చెల్లాయి ఉంది. ఆమె దగ్గరైనా నాకు కాస్త మనశ్శాంతి లభిస్తుందేమో నన్న ఆశతో బయలుదేరాను. 'భగవంతుడు మేలుచేస్తే, మళ్ళీ కలుసుకుందాం. మీ మిత్రుడికి నా శుభకాంక్షలు తెలియ జేయండి."

ఆయన వెళ్ళిపోయాడు. నాలో దుఃఖం మిగిలింది. మనశ్శాంతి కోసం ఆయన యిన్నాళ్ళుగా, ఇట్లా తిరుగుతూ ఉన్నా డేమో!! రెండుక్షణాల పిదప, నా ఆలోచ నలు విచిత్రమైన ఫణితిలో కలవరపడ దాయి. పద్మావతి—అవును, పద్మావతి.

* * *

నీరెండలో నానీడ చాల పొడుగైదిగింది. కొత్త ప్రదేశంలో, చిరుగాలికి, నా నుదు టిపై ముంగురులు కొత్తగా కదలాడు తున్నాయి. రావి చెట్టు దగ్గర నిలబడి, రెండుక్షణాలు ఎవరైనా కన్పిస్తారేమోనని చూచాను. అల్లంత దూరాన పదేళ్ల కుర్రాడు మాత్రం నావైపే వస్తూ కని పించాడు. అతను నావంక విచిత్రంగా చూచి—"ఏ ఊరండీ మీది" అని అడిగాడు. చిరునవ్వుతో అబ్బాయి ప్రశ్నను త్రోసి పుచ్చి, "నటరాజుగారి యిల్లెక్కడో కాస్త చూపిస్తావా?" అని అడిగాను.

అతని వెనుకను నలభైగజాలు నడిచి పిదప అమాంతం నన్ను నటరాజు కౌ గిలించుకున్నాడు.

"గురూగారూ! నన్ను క్షమిస్తారని కలలో కూడా అనుకోలేదు. నా మీద దయ తలచి వచ్చారు. వస్తున్నానని ఒక్క కార్డుముక్క రాస్తే ఏం పోయింది సార్! రెక్కలు కట్టుకుని రైలుస్టేషన్‌కి వచ్చే

వాడిని. ఈ రెండు వైపుల్లా నా భుజాల మీద ఎక్కించుకుని సవారీ మోసుకు రాక పోయేవాడివా! ఏమైతేనేమి సార్! మీరు వచ్చారు. అంతే చాలు. అయ్యయ్యో! నిలబడే ఉన్నారు. రండి సార్—" అంటూ కొండంత సంబరపడిపోతున్న అతని భుజం మీద చేయివేసి, ఆదరభావంతో దగ్గరకు తీసుకున్నాను. కొత్త పెళ్ళికూతురు మాదిరి అతను తలవాల్చుకు, ఇంచక్కా నా కౌగిలిలో యిమిడిపోయాడు. అతనిని ఆలింగనం చేసుకుంటూ ఉండే మనసు పులకించింది.

"నటరాజా!" అన్నాను, మెల్లగా—ఆనందాతిరేకంతో.

"గురూగారూ!" అన్నాడు నటరాజు.

"నేను గురువు నేమిటోయ్ నీకు. ఎవ రేనా వింటే నవ్విపోగలరు" అన్నాను.

ఇద్దరం లోపల గదిలో కూచున్నాం. కాఫీలు సేవించాం. ఆపై, బడలిక వదలేందుకు చన్నీటి స్నానమాడి, చలువ ధోవతి కట్టుకుని వాలుకుర్చీలో కూచున్నాను. నటరాజు ముఖంలో నా రాకవల్ల ఆనందం విరిసి, వింతగా భాసిస్తున్నది. ప్రతి నిమిషమూ నన్నతను "గురూగారూ!" అంటూ వెంటనంటి తిరుగుతూ ఉన్నాడు.

వాలుకుర్చీలో కూచున్న నా కంటికి నిలువుటద్దం ప్రక్కగా ఒక యువతి ఫోటో కనిపించింది. లేచి నిలబడి, దగ్గరగా నడిచి ఆ ఫోటోను పరిశీలించాను. వెనక్కి తిరిగి, నటరాజు వంపు ప్రశ్నార్థకంగా చూశాను. అతని ముఖం మీద చిరునవ్వు వెలుగుతూ ఉన్నది కాని, అది వెనుకటి కాంతితో లేదు.

"ఆమె పేరు పద్మ గురూగారూ!"

పద్మ పేరు వింటూనే, నేను వచ్చిన పని జ్ఞాపకం వచ్చింది. నాలో మిగిలిన ప్రశ్నకు సమాధానం ఈ ఊళ్లోనే దొరకాలి. పద్మ నటరాజు దగ్గరకు చేరైనా ఉండాలి. లేదా, పుట్టింట్లో ఉండి ఉండాలి. ఆమె పుట్టిల్లు దూరం కాదు. నటరాజు ప్రక్కింట్లోనే పద్మ కనిపించవచ్చు.

"నటరాజా! నేను ఒక్క ప్రశ్న వేస్తాను?" అన్నాను.

"చెప్పండి..."

"పద్మ సంగతేమిటి?"

ప్రశ్న వింటూనే అతను వెర్రిమొగం వేశాడు.

"పద్మ...ఏమిటి మీరడిగేది?" అని ప్రశ్నించాడు.

అయితే—పద్మావతి నటరాజు దగ్గరకు రాలేదు. ఆమె యెక్కడున్నదో అతనికి తెలియదు. మరి ఆమె పుట్టింటికి చేరిన వైనమైనా అతనికి తెలిసి ఉండాలి. దాదాపు పదిహేను రోజుల వెనుక భర్త దగ్గర నుండి బయలుదేరిన పద్మావతి సంగతి నటరాజుకు తెలియకపోవడమేమిటి? నేను చెప్పాను—

"ఆవేశం మనిషిని పిచ్చివాడిని చేస్తుంది. పరిసరాలను, పరిణామాలను గమనించ నంతటి మూర్ఖుణ్ణి చేస్తుంది. పద్మను చూచి, నువ్వు ఆమె తండ్రిపై విరుచుకు పడ్డావు. దాని పరిణామాలను చూచాయగానైనా ఆలోచించావు కావు. అంతవరకూ మీరు ప్రేమించుకున్నారని మాధవరావు గారికి తెలియదు. ఆయన విన్నాడు. విన్నంతనే ఆ మంచివాడి హృదయం కలగుండు పడింది. ఊహ తెలిసినప్పట్నించీ కలిసి పెరిగిన జంటను విడదీశానే అని మధనపడ్డాడు."

ఒక ఆలోచన తోలుస్తోంది. పద్మ సుఖంగా భర్తతో బ్రతుకుతున్నదని నటరాజు యోచిస్తూ ఉండాలి. అయితే, నేనేం చేస్తున్నాను? అతని ఆలోచనను భగ్నం చేశాను.

భయపడినంతా అయింది. నటరాజు ముఖం నల్లగా మాడిపోయింది. అతని పెదవులు వణకుతున్నాయి. నిలువెల్లా కంపించిపోతూ, "నేను మనిషిని కాను గురూగారూ! పద్మ జీవితాన్ని నాశనం చేశాను. నా పాపానికి ప్రాయశ్చిత్తం లేదు గురూగారూ! నేను మూర్ఖుడిని" అంటూ, రెండు చేతుల మధ్య ముఖాన్ని దాచుకుని భోరు మన్నాడు.

నటరాజు మూర్ఖుడు కాదు. పైగా ఆపదం నాకే వర్తిస్తుందేమో! కలలోన్ని ప్రశాంతంగా బ్రతుకుతున్న నటరాజుపై ఓరాయి విసిరిన నా అనాలోచిత ప్రవర్తనను ఏవిధంగా దూషించుకోవాలి? జరిగిన పొరబాటు ఎలాగూ జరిగింది. అతన్ని ఏదోవిధంగా ఊరడించాలి మరి!

"నటరాజా! అది నీ తప్పుకాదు. మన బలహీనత అది పరిణామాలను ముందే యోచించుకోలేని మన అశక్తత అది. దాని ఫలితం యింత దారుణానికి దారి తీసింది. నువ్వు విచారించి ప్రయోజనం లేదు."


"అయితే మరి పద్మ ఏమైందో తెలుసా మీకు?"

నాకేమి తెలుసు? తలవనిది నా మాత్రం పూసగుచ్చినట్టు చెప్పాను. తిరిగి అన్నాను కదా "పద్మ వాళ్ళు మా యింటి ప్రక్కనే గదా"

కాదట! పద్మ పెళ్ళికాంగానే, ఆ కుటుంబం కోనసీమలో స్థిరపడింది. అంతేకాదు. హృద్రోగంతో పద్మతల్లి మరణించిందట. పద్మ తండ్రి ఒక్కడూ అయోమయంతో బడిపంతులుగా పని చేస్తున్నాడట. ఈ విషయాలన్నీ హైదరాబాదులో ఉండగా ఉనవ తెలియవని, పల్లెకు వచ్చిన తరువాతనే తెలుసుకొన్నానని అతను చెప్పాడు.

ఒక నిట్టూర్పు విడిచి వచ్చాను. నటరాజుకు పద్మ సంగతి చెప్పకుండా ఉంటే బావుండేది.

"అయితే గురూగారూ! పద్మ తండ్రి దగ్గరకు చేరి ఉంటుంది. మాధవరావు గారి మనసును బాధ పెట్టాను. పద్మ జీవితం పాడు చేశాను. మనసిచ్చినందుకు,



ఈ భూమ్మీద తన గుండెలో నిలుపుకున్న అందమైన అమ్మాయికి యింతకంటె మహోపకారాన్ని చేసి ఉండడు."

ఆ రాత్రి నటరాజా పసిపిల్లవాడి మాదిరి ఆ కడుపుతో తలదాచుకుని, నిదురపోయాడు. తెల్లవారి లేస్తూనే — చిరునవ్వుతో "రాకరాక మా యింటికి వచ్చిన మీకు నేనిచ్చే ఆతిథ్యం యిదేనా లేవండి. గురూగారూ! ఈ రోజంతా బ్రతుకులోని భారాన్ని గాలికి వదలివేసి, చిన్నపిల్లల మాదిరి ఆడుకుందాం" అన్నాడు.

ఆశ్చర్యమైంది. రాత్రంతా ఏకధారగా ఏడ్చిన వాడికి ఇంత గుండె నిబ్బరం ఎక్కడ నుంచి వచ్చింది. ఎంతటి దుఃఖాన్నైనా కొనగోటితో మీటగల ఆత్మశక్తి నటరాజా కెలా వచ్చింది?

ఒక్కక్షణం మానవసహజమైన అనుమానం ప్రవేశించింది. ఒకవేళ పద్మావతి నటరాజా దగ్గరకే వచ్చిందేమో! ప్రస్తుతం ఆమె నటరాజాతోనే ఉంటున్నదేమో! ఈ విషయం నాకు తెలియకుండా ఉండేందుకు గాను ఇంత దుఃఖమూ — ఇంత ఆత్మ దూషణమూ నటనలోని భాగాలేమో! ఈ ఆలోచన సాగుతూనే ఉంది ఆ రోజంతా. రాజ ప్రాసాదం వంటి ఆ కొంపలో ఆడవాళ్ళెవరూ కన్పించలేదు. ఫోటోలోని పద్మ ముఖం ఆ యింట్లో ఏమూల నుండైనా తొంగి చూడగలదని ఆశించాను. అయినా, అంత మంచివాడు నాముందు ఏ ఫలితాన్ని ఆశించి యిలా నాటకమాడుతాడు అనికూడా అనిపించింది. ఉండబట్టలేక అడిగేశాను.

నా ప్రశ్న విని నటరాజా నవ్వాడు. కోపగించలేదు. నవ్వుతూనే చెప్పాడు "మూడేళ్ళ పర్యంతం మీ అడుగుజాడల్లో నడిచిన నన్ను ఇట్లా అనుమానించడం భావ్యం కాదు. మీరు చెప్పేవన్నీ కథల్లో సంగతులు. మనిషి బతుకును కథతో ముడిపెట్టకండి. బతికున్న వాళ్ళ జీవితాలెప్పుడూ కథలు కావు. మీరు చెప్పేవరకూ పద్మ సంగతి తెలీదు నాకు. దాదాపు పద్మను మరచిపోవాలని ప్రయత్నం చేశాను. మరచిపోయాను కూడ. మీరు వచ్చి, కథ చెప్పి, కన్నీళ్ళు తెప్పించారు. ఇప్పుడు మళ్ళీ మరో విధంగా కథను మారుస్తున్నారు. గురూగారూ! మీరేమైనా అనండి. నేను మీ శిష్యుణ్ణి"

బ్రతుకులోని భారాన్ని వదలి, ఆ రోజంతా హాయిగా గడపదలచిన నటరాజా

[illegible]

ముఖంపై అపగలంతా చిరునవ్వు చెరిగిపోలేదు. తోటల్లోపడి పరుగులెత్తాము. మామిడిపళ్ళ మూటా చూశాము. జామిపళ్ళు తిన్నాం. మేము బావి దగ్గర కూర్చుంటే నటరాజా అందమైన తన పద్మని [illegible] దక్కని పాటలు పాడాడు.

సన్నగా చీకటి పడుతున్న వేళ, యింటికి తిరిగి వస్తూ ఉండగా — "గురూగారూ! నన్ను అనుమానించినందుకు బాధలేదు. కాని, ఆ విధంగానైనా అయితే ఎంతో సంతోషించే వాడిని. కొండంత సంబరంతో పద్మను సమాహ్వానించి, నా అర్ధాంగిగా చేసుకునే వాడిని. ఆమె నా దగ్గరకు రాలేదు. రాదు కూడా. తండ్రి దగ్గరకే చేరి వుంటుంది." అన్నాడు నటరాజా.

ఆ విషయం మళ్ళీ ప్రస్తావనకు రాలేదు. ఆ మరునాడు నేను బయలుదేరే వేళనైనా అతను పద్మ విషయం చెప్పలేదు. అతనిలో ఆసక్తి పెంచేందుగ్గాను — "నేను కోనసీమకు వెడుతున్నాను." అని చెప్పాను. అయినా, అతను పద్మ విషయమై ఉత్సాహం చూపలేదు. తన మామూలు ధోరణిలో నటరాజా నాకు వీడ్కోలిచ్చాడు.

మాధవరావు తెలిసి చేసినా, తెలియక చేసినా రేపు భగవంతుడి ముందు మోకరిల్లి తప్పు చేశానని చెప్పుకునేందుకు భయపడ్డాడు. నటరాజా మనిషి అంతర్యాన్ని నమ్మి, తెలిసి తప్పు చేయకుండా జాగ్రత్తపడ్డాడు. ఇద్దరూ చిత్రమైన మంచివాళ్ళు.

అక్కడి నుండి బయలుదేరి, సరాసరి అమలాపురం చేరుకున్నాను. నాతో మిగిలిపోయిన ప్రశ్నకు సమాధానం తెలుసుకునేందుకు పద్మ తండ్రి రంగారావు గారు పని చేస్తున్న పాఠశాలకు వెళ్ళాను. ఆయన నన్ను చూస్తూనే గుబురు మీసాలపై చిరునవ్వును వెలయించి, "ఏం నాయనా! నా పేరే రంగారావు. ఏంకావాలి?" అని అడిగాడు.

"హైద్రాబాదు నుంచి వస్తున్నాను. మాధవరావు గారు మా ఆఫీసరు" అని మాత్రం చెప్పాను.

నా మాటలు వింటూనే ఆయన ముఖం కందగడ్డ అవుతుందనుకున్నాను. ముఖమింత చేసుకుని, "ఏం నాయనా! మావాళ్ళు క్షేమంగా ఉన్నారా? మా అమ్మాయి నాకు చెప్పమని ఏం కబుర్లు చెప్పింది" అని

నా గుండెల్లో రాయి పడింది. ఏ అనుమానం నా నరనాడుల్నూ కృంగదీసిందో, అది నిజమైపోయింది. ఆ కన్నతండ్రికి ఈ కథంతా ఎట్లా చెప్పేది? నాకు నోరాడలేదు. మౌనవదనం పైకి మాయానవ్వు తెచ్చుకుని, "అంతా క్షేమం అని చెప్పమన్నారు. ఏం విశేషాల్లేవు. మరో పది రోజుల తరువాత హైదరాబాదు వెడతాను. వెళ్ళేముందు తప్పక కనిపిస్తాను" అని చెప్పేసి, బయటపడ్డాను.

పద్మావతి భారతదేశంలో పుట్టింది. అనాదిగా ఈ దేశంలోని మానిని మనస్తత్వమే ఆమెకు అలవడింది. పసితనం నించీ నటరాజాను ప్రేమించింది. అయితేనేమి, తండ్రి తన బాగుకోరి, మంచి సంబంధాన్ని ఏరి కోరి తెస్తే ఆయన మాటను కాదనలేక, మనసులోని ప్రేమమూర్తిని మరచిపోయి, మాధవరావు నీడను చేరుకుంది. ప్రేమ విచిత్రమైన గుణం గలది. వివాహిత భర్త వినా పరపురుషుని సంగతి యోచించకూడదు. పద్మావతి భర్తను దైవంగా ఎంచి, ఆయనను ప్రేమించేందుకు ప్రయత్నించింది. నటరాజా ప్రవర్తనవల్ల ఆమె జీవితోద్యానవనంలో వడగాలి వీచింది. మాధవరావు మంచివాడు. సహృదయంతో ఆ ప్రేమికుల సుఖాన్ని కోరాడు. కాని, పద్మ అంతర్యాన్ని గ్రహించలేకపోయాడు. తండ్రి తన అభీష్టానికి అనుగుణంగాని సంబంధం తెచ్చినపుడు ఎట్లా ఎదురు చెప్పలేకపోయిందో పద్మావతి యిప్పుడూ అదేవిధంగా భర్త మాటకు ఎదురు చెప్పలేకపోయింది. కాని నటరాజా ఆమె హృదయంలో లేడు. అతని వద్దకు ఆమెకు చేరలేకపోయింది. అంతేగాక — భర్తకూ తనకూ ఒకగొప్ప విభేదాన్ని కల్గించిన నటరాజాను ఆమె క్షమించలేకపోయింది. పోగా, తండ్రి దగ్గరకు ఏ ముఖం పెట్టుకుని తను వెళ్ళగలుగుతుంది. తల్లిపోయిన ఆవేదనకు తోడు తను కొత్త బాధను ఆయనకు కలిగించలేదు. అందుకే ఆమె అయినవారికి దూరంగా నడిచింది.

వాళ్ళు ముగ్గురినీ మూడు విచిత్రమైన మనస్తత్వాలు. గుర్రబ్బండిలో కూచుని ఒక నిట్టూర్పు విడిచిపుచ్చాను. మంచివాళ్ళ జీవితాలు యిట్లా కథలైతే వాళ్ళకు కలిగిన బాధ అటుంచి, ప్రేక్షకుణ్ణిగా అమితమైన బాధ ననుభవించవలసి వచ్చింది.